Place: Hyderabad **The Kakatiya Co-operative Urban Bank Ltd**

THE KAKATIYA CO-OPERATIVE URBAN BANK LTD
CHINTAL BRANCH
Sy.No. 188/B, Sadguru Building 1st Floor, Chintal, Hyderabad-500037.

POSSESSION NOTICE (Symbolic)

Under Rule 8(1) and (2) (For immovable property)

WHEREAS The undersigned being the Authorized Officer of the **The Kakatiya Co-operative Urban Bank Ltd, Hyderabad** under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of the powers conferred under Section 13(12) read with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a Demand Notice Dated: 02.06.2026 calling upon the borrower: **A/c No. – ML-100330071000018 / 100330111000248 . 1.Sri. Mohammed Sirajuddin S/o Mohammed Tajuddin,** Address : H.No.10-11,Khurshi Mouli, Kandi Village and Mandal, Sanga Reddy Dist—502285. **2. Sri.Mohammed Raheemoddin S/o Md. Tajuddin,** Address : H.No.10-11, Khurshi Mouli, Kandi Village and Mandal, Sanga Reddy Dist-502285. **3.Sri Mohammed Samiuddin, S/o Md. Khaja Miya,** Address : H.No. 7-55, Kondapur Village & Mandal, Sanga Reddy Dist-502306. **4. Sri. Garakurthi Mahender, S/o G. Manaiah,** Address : H.No. 6-58, Kondapur Village & Mandal, Sanga Reddy Dist-502306.

To repay the amount mentioned in the notice being **Rs.97,02,042/- (Rupees Ninety Seven Lakhs Two Thousand and Forty Two Only) as on 31.05.2026.** together with future interest from 01.06.2026, cost expenses charges etc,within 60 days from the date of receipt of the said notice. The said Notice has been published in "The Visionary News" and "Vaartha Prapancham" on 20.06.2026.

As you have failed to repay the amount, notice is hereby given to the borrower/guarantors and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under section 13(4) of the said Act read with Rule 8 and 9 of the said rules on **25th day of August 2026.**

The borrower/guarantors in particular and the public in general are hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **The Kakatiya Co-operative Urban Bank Ltd, Hyderabad** for an amount of **Rs.97,02,042/- (Rupees Ninety Seven Lakhs Two Thousand and Forty Two Only) as on 31.05.2026.** together with future interest from 01.06.2026, cost expenses charges etc, thereon.

The borrowers attention is invited to provisions of sub section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secure asset.

SCHEDULE

(Please state the particulars if the immovable properties mortgaged to the Bank as stated in the documents having reference to the mortgage documents /deeds) (Schedule 'C')

SCHEDULE OF THE PROPERTY

Part-I : Primary Security : All current assets including stocks, books, debts, receivables, consumable stores, spares, Vehicles hypothecated movable plant & Machinery and other fixed assets etc.,

Part-II : All that the House No.9-98, Admeasuring 304.Sq.Yds., Ground Floor up area 294.50 Sq.Fts., and Ground Floor built up area 294.50 Sq.fts., Roof covered with R.C.C as shown in the plan annexed here with Assessment No.1176, Situated at Kandi Village and Mandal, Sanga Reddy District, Telangana State in favour Mr.Md Sirajjuddin S/o Mr. Md Tajuddin (Late) and Mr.Mohammed Raheemoddin S/o Mr.Md Tajuddin (Late) Vide Registered Sale Deed No.12956/2022 dated 22.03.2022 and Registered at the office of the Sub Registrar Sanga Reddy and Bounded by : **Boundaries:** North: House of Srinivas Reddy, South: Place of Grampanchayathi, East: House of Sirajuddin, West: Road.

Date: 25-08-2026 **Authorised Officer**
Place: Hyderabad **The Kakatiya Co-operative Urban Bank Ltd**

AANANDA LAKSHMI SPINNING MILLS LIMITED

Regd Office: Surya Towers, 6th Floor, 105, S.P Road, Secunderabad – 500 003, Telangana Telephone : (91) 40 27843333
Email :info@aanandalakshmi.com: website:www.aanandalakshmi.com

NOTICE OF ANNUAL GENERAL MEETING, EVOTING AND BOOK CLOSURE

1. Notice is hereby given that the 13 th Annual General Meeting (AGM) of Aanandalakshmi Spinning Mills Limited, will be held on Wednesday, 30 th September, 2026 at 10:30 A.M. at Incredible One Hotel, 1-2-40, 41 & 43, Park Lane, Sandhu Apartment, Kalasiguda, Secunderabad, Telangana 500003 to transact the business as set out in the notice of AGM.
2. In compliance with the SEBI (Listing Obligations and Disclosure Requirement)Regulations, 2015 (Listing Regulations) read with circulars issued by Ministry of Corporate Affairs ('MCA') dated April 08, 2020, April 13, 2020, May 05, 2020, January 13, 2021, May 05, 2022 and December 28, 2022, September 25, 2023 and September 19, 2024, (collectively referred to as 'MCA Circulars'). The Notice of the AGM alongwith the Annual Report for the financial year 2025-26 is being sent only through electronic mode to those Members whose email addresses are registered with the Company/ Depositories. The Notice of the AGM and Annual Report is available on the website of the Company at **www.aanandalakshmi.com**
3. Members holding shares in physical mode are requested to update their e-mail addresses, name, and residential address by sending an email to the Registrar and Transfer Agent of the Company at einward.ris@kfintech.com or by sending a letter at the address M/s. Kfin Technologies Limited, Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad — 500 032.
4. Members holding shares either in physical form or dematerialized form as on the cut-off date i.e **18th September, 2026** may cast their vote electronically on the business as set forth in the Notice of the AGM through electronic voting platform provided by Kfin Technologies Limited from a place other than venue of the AGM ('remote e-voting').All the members are informed that:
   a. The remote e-voting shall commence on **26th September 2026 (9:00AM IST)**
   b. The remote e-voting shall end on **29th September 2026 (5:00 PM IST)**
   c. The cut- off date for determining the eligibility to vote by electric means or at the AGM is **18th September 2026**.
5. Any person who becomes a member of the Company after dispatch of the Notice of the Meeting and holding shares as on the cut-off date i.e. 18 th September 2026, may obtain the user ID and password by writing to Kfin Technologies Limited at evoting@kfintech.com or einward.ris@kfintech.com. However, if the person is already registered with Kfin for remote e- voting then the existing user ID and password can be used for casting vote.

Members may note that:-

a) The remote e-voting shall not be allowed beyond the said date and time. Once the vote on a resolution is cast by a member, the same cannot be changed subsequently.
b) The facility for voting through polling paper shall be made available at the AGM for the members who have not cast their vote by remote e- voting;
c) The members who have cast their vote by remote e-voting prior to the AGM may also attend the AGM but shall not be entitled to cast their vote again;
d) The members who do not have access to E-voting facility may also send their assent or dissent in writing in respect of the resolutions set out in the Ballot form enclosed along with the notice; and
e) A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date shall be entitled to avail the facility of remote e-voting or voting at the AGM through polling paper.

6. Members may also note that the Register of members and Share Transfer Books of the Company will remain closed from **Saturday, 19th September, 2026 to Wednesday, 30th September, 2026** (both days inclusive).
7. Further, in case of queries and / or grievance, in respect of voting by electronic means, members may refer to the Help & Frequently Asked Questions (FAQs) and E-voting user manual available at the download section of https://evoting.kfintech.com or contact at evoting@kfintech.com.

By order of the Board of Directors
For Aananda Lakshmi Spinning Mills Limited
Sd/-
Devender Kumar Agarwal
Managing Director

Place : Secunderabad
Date : 29-08-2026

THE KAKATIYA CO-OPERATIVE URBAN BANK LTD
CHINTAL BRANCH
Sy.No. 188/B, Sadguru Building 1st Floor, Chintal, Hyderabad-500037.

POSSESSION NOTICE (Symbolic)

Under Rule 8(1) and (2) (For immovable property)

WHEREAS The undersigned being the Authorized Officer of the **The Kakatiya Co-operative Urban Bank Ltd, Hyderabad** under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of the powers conferred under Section 13(12) read with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a Demand Notice Dated: 25.05.2026 calling upon the borrower: **A/c No. – ML-100030111000887. 1. Sri. Chiranji Krishna Reddy S/o Sri Chiranji Nandam Reddy,** H.No. 5-1-95/3/C/1/2/A/1, Ganesh Nagar, Sanga Reddy Town, Sanga Reddy District-502001. **Co-Obligant: 2. Smt. Chiranji Lavanya, W/o Chiranji Krishna Reddy ,** H.No. 5-1-95/3/C/1/2/A/1, Ganesh Nagar, Sanga Reddy, Town, Sanga Reddy District-502001, **Guarantor: 3.Mr. Nimmagadda Hanumantha, S/o Sri. N. Nageswara Rao,** Flat No.1001,F-Block, Aditya Ahena, OU Colony, Shaikpet, Golconda, Hyderabad-500008, **4.Mr. Naikoti Praveen Kumar, S/o N. Hanumappa,

ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు కార్యాచరణ రూపొందించాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డిబ్యూరో , ఆగష్టు 29 (నినాదం): జిల్లాలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ-- ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి విద్యార్థిలో నిర్దేశిత అభ్యసన సామర్థ్యాలు సాధించేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ సమీక్ష సమావేశంలో , ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు, పాఠశాలల పనితీరు, మూల్యాంకన ఫలితాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రస్తుత అభ్యసన స్థాయి అంచనా ఫలితాల ఆధారంగా మెరుగైన విద్యను అందించాలని పేర్కొన్నారు. జిల్లా లో మొత్తం 254 ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటీంట్ పాఠశాలలో ఉన్నాయని అందులో చదువుతున్న విద్యార్థులందరికీ ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటీన్సీర్ రావాలని వచ్చే విధంగా సూపర్వైజింగ్ చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి ఎఫ్ ఎల్ ఎన్ కాంపిటీన్సీర్ తగ్గట్టు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మూల్యాంకన ఫలితాల ఆధారంగా విద్యార్థులలో ఉన్న అభ్యసనలోపాలను గుర్తించి, వాటినివారణకు లోపనివారణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో ప్రాథమిక సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకు ఆకస్మిక మూల్యాంకనం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎఫ్ ఎల్ ఎన్ కి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. పాఠశాల లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చాలని సూచించారు. విద్యార్థులలో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. పాఠశాలల్లో లక్ష్య నిర్ధారణ పోస్టర్లు ఏర్పాటు చేసి, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పర్యవేక్షణ బృందాలు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల విషయాల వారీ సామర్థ్యాలు, సాధించిన ఫలితాలు, అభ్యసన లోపాలు గుర్తించి, తక్కువ స్థాయి ఫలితాలు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా తల్లిదండ్రులకు కూడా ఎఫ్ఎల్ఎన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, విద్యార్థుల అభ్యసన పురోగతిని తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి అవసరమైన ప్రాథమిక సామర్థ్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి, జిల్లా సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్ బాలయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొలను హన్మంత్ రెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 29 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ గ్రామంలోని పలు సర్వే నంబర్ల పరిధిలోని భూములను 22/ఎ (ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ) జాబితా నుంచి తొలగించేలా కృషి చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, నివాసితులు కలిసి ప్రత్యేకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.గత కొంతకాలంగా 22/ఎ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వెంకట్రాయ్ నగర్, జి ఎల్ ఎన్ /జి ఎల్ ఎస్ , సాయి కాలనీ, బాలాజీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా సర్వే నంబర్లు 233/4, 233/10, 233/11, 233/12తో పాటు వాటి పరిధిలోని ఇతర భూములను 22/ఎ జాబితా నుంచి మినహాయించేలా చర్యలు తీసుకోవడంతో కాలనీవాసులకు ఎంతో ఊరట లభించింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల తమ భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారమై, భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తొలగుతాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మురళి, డీసీసీ జనరల్ సెక్రటరీ మౌళేశ్వర్ రావు, సర్కిల్ అధ్యక్షులు ఇందిరా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్, శ్రీదేవి , పలు కాలనీ అసోసియేషన్ల నాయకులు, నివాసితులు పాల్గొన్నారు.

సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ నాయకులపై జగ్గారెడ్డి ఫైర్

సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్ మండలాల పార్టీ కమిటీలు ప్రకటిస్తున్న సమయంలో లిస్టులో పేరున్న నాయకులు గైర్హా జరు



సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29 (నినాదం): టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శనివారం సంగారెడ్డి క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొంతమంది నాయకులు హాజరు కాకపోవడం పై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చాలా విస్తృతమైన పార్టీ అని పార్టీ గురించి కార్యకర్తలు అందరూ సాయి శక్తుల పని చేయాలన్నారు. హాజరైన నాయకుల పేర్లు చెబుతూ రానున్న రోజుల్లో వారికి పదవులు దక్కుతాయని తెలిపారు.రెండ్రోజుల్లో నా కొడుకు ఎంగేజ్ మెంట్ ఉన్నా ఈ రోజు 11 గంటలకే సంగారెడ్డి వచ్చాను. నాకు ఎన్ని పనులు ఉన్నా పార్టీయే ముఖ్యమని తెలిపారు. ఇంట్లో శుభకార్యం ఉంటే అందరూ ఏర్పాట్లలో ఉంటారు...కానీ నేను సంగారెడ్డిలో ఉన్నాను అన్నారు. నాకు రాజకీయం అంటే షోకు, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉంది కాబట్టి ఇలా ఉన్నా రాజకీయాలంటే షోకు, జీల్, ఆసక్తి ఉన్నవారిని మాత్రమే మండల కమిటీల్లోకి తీసుకోండి మీ నాయకుడు ఆయన సూచించారు. ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేసేవారిని తీసుకోవద్దు ఆయన హితవు పలికారు.మీటింగ్ కు రాని వారిని కమిటీ నుంచి వెంటనే తొలగించి, మీటింగ్ కు వచ్చిన వారి పేర్లు చేర్చండి అని కమిటీ ప్రెసిడెంట్ల కి జగ్గారెడ్డి ఆదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివ్పేట్, కంది పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

9వ వార్డులో పారిశుధ్య పరిరక్షణకు పెద్దపీట..

శ్రీరామ్‌నగర్‌లో శానిటైజేషన్ డ్రైవ్..

కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్..



సుల్తానాబాద్, ఆగస్టు 29 (నినాదం): వర్షాకాలంలో సీజ నల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు సుల్తానాబాద్ మున్సిపా లిటీ 9వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో శానిటైజేషన్ డ్రైవ్ చేపట్టారు. కౌ న్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను శుభ్రం చేయించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించారు.డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ జ్వరాల వ్యాప్తిని నియం(త్రించేందుకు వార్డులో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేసినట్లు కౌన్సిలర్ ప్రభాకర్ తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుతూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్ స్పెక్టర్ ఎస్. రమేష్, జవాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించింది

ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి వివక్ష వేధింపులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 29 (నినాదం): రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని ఎస్సీ ఎస్టీ ల పై ఎలాంటి వివక్ష వేధింపులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా తూముకుంట లో జరిగిన పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పౌరహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది. ఎస్సీ, ఎస్టీలపై ఎలాంటి వివక్ష, సామాజిక అణచివేత, దాడులు, వేధింపులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం విలువలను పాటించాలి.బాధితులు పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా చట్టప్రకారం తక్షణమే స్పందించాలి. దాడులు, అవమానాలు, భూవివాదాలు, సామాజిక వివక్షకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి.జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ భూములు, సంక్షేమ పథకాలు, పౌరహక్కుల ఉల్లంఘన కేసులను జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకుని పరిష్కరించాలి. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలి.ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఆర్డిఓ వెంకట రెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు





కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 29 (నినాదం) : టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టి వంశీకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు క్రీడా మైదానంలో హాకీ మాంత్రికుడు "మేజర్ ధ్యాన్‌చంద్" పుట్టినరోజును 29 ఆగస్ట్ 1995 న "నేషనల్ స్పోర్ట్స్ డే గా" ఆనాటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వం)ప్రకటించింది నాటినుండి జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను భారతదేశమంతా జరుపు కుంటుంది. క్రీడ మైదానం నుండి భారత దేశానికి ఎన్నో బంగారు పతకాలను సాధించి భారత దేశ సత్తాను చాటి విజయకేతనం ఎగురవేసిన క్రీడాకారులకు స్ఫూర్తిగా భారతదేశ యావత్ విద్యార్థి లోకం భారతదేశానికి గర్వంగా పిలవాలని " హర్ బచ్చా కేలేగ -- భారత్ ఆగే బడేగా" అనే నినాదంతో టివిఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ పాఠశాలల స్కూల్ క్యాబినెట్ విద్యార్థిని విద్యార్థులు వీరా జవాలను వెలిగించి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెయిన్ బ్రాంచ్ టి వి ఆర్ మోడల్ హైస్కూల్లో మేనేజింగ్ డైరెక్టర్ వంశీ కృష్ణారెడ్డి స్పోర్ట్స్ ఫ్లాగ్ ఎగరవేశారు. అనంతరం వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉదయం 4 నుండి 5 గంటలకు లేచి క్రీడా మైదానానికి వెళ్లి శరీర దృఢత్వాన్ని పెంచే వ్యాయామాలను చేయాలని, దాని ద్వారా శారీరకంగా మానసికంగా బలపడి గొప్ప పౌరుడుగా, క్రీడాకారునిగా ఎదుగుతారని సూచించారు. దేశం గర్వించేలా బంగారు పతకాలు సాధించే స్థాయికి ఎదగాలని హితవు పలికారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి సూర్యోదయం కంటే ముందు లేచి ఒక గంట వ్యాయామాలు చేయాలని అందుకు టి వి ఆర్ మోడల్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయులచే ఫిజికల్ ఫిట్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి విద్యార్థి పాల్గొని మంచి ఆరోగ్య వంతులుగా ఎదుగుతారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ యం జయరాజ్, వ్యాయామ ఉపాధ్యాయుల నిర్వహణలో స్కూల్ క్యాబినెట్, క్రమశిక్షణ మండలి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్, సూర రవిచంద్రా రెడ్డి, దీప్తి రెడ్డి లు జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు నిర్వహించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి

క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు 29 (నినాదం): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నోటీసులు అందజేసిన అనంతరం తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై శనివారం ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు బూత్ లెవల్ అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తూ, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరిస్తూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నామని సీఈఓ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నియోజకవర్గాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. నోటీసుల పంపిణీని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని మరింత వేగవంతం చేయాలని ఈఆర్ఓలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ గరిష్ట సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ వారీగా, మండలాల వారీగా ప్రతిరోజూ నోటీసుల పంపిణీ పురోగతిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నోటీసుల పంపిణీ పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ది కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

చింతల్ బ్రాంచ్ :
సర్వే నెం. 188/బి, నద్దురు బిల్డింగ్, 1వ అంతస్తు, చింతల్, హైదరాబాద్-500037.

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయంగా)

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ది కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేదీ : 25.05.2026**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం దిగువ **రుణగ్రహీత: A/c No.ML-10003011100088 7, 1) శ్రీ చిరంజి కృష్ణా రెడ్డి తండ్రి శ్రీ చిరంజి నందం రెడ్డి,** ఇం.నెం.5-1-95/3/సి/1/2/ఎ/1, గణేష్ నగర్, సంగారెడ్డి టౌన్, సంగారెడ్డి జిల్లా-502001. **సహ-అల్లిగెంట్ : 2) శ్రీమతి చిరంజి లావణ్య భర్త చిరంజి కృష్ణారెడ్డి,** ఇం.నెం.5-1-95/3/సి/1/2/ఎ/1, గణేష్ నగర్, సంగారెడ్డి టౌన్, సంగారెడ్డి జిల్లా-502001. **హామీదారు : 3) శ్రీ నిమ్మగడ్డ హనుమంత తండ్రి శ్రీ ఎన్.నాగేశ్వరరావు,** ఫ్లాట్ నం.1001, ఎఫ్-బ్లాక్, ఆదిత్య అపెనా, ఓయు కాలనీ, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్-500008, **4) శ్రీ నాయికోటి ప్రవీణ్ కుమార్ తండ్రి ఎన్. హనుమప్ప,** ఇం.నెం.2-11/1, పుల్‌ల్ మండలం, పోచారం, మెదక్-502293.

వారిని నోటీసులో తెలిపిన మొత్తమును **తేది : 31.03.2026 నాటికి రూ.1,04,25,695/- (రూపాయల ఒక కోటి నాలుగు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల తొంభై ఐదు మాత్రమే) మరియు 01.04.2026** నుండి వర్తింపుతో భవిష్య వడ్డీ + ఛార్జీలు + వ్యయాలను సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది సదరు నోటీసు "ది విజనరీ న్యూస్" మరియు "వార్తా ప్రపంచం"లో తేది : 20.06.2026న ప్రచురించబడినది.

మీరు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9 తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకముదారు **25 ఆగస్టు, 2026న** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **ది కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం **తేది: 31.03.2026** నాటికి **రూ.1,04,25,695/- (రూపాయలు ఒక కోటి నాలుగు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల తొంభై ఐదు మాత్రమే)** + 01.04.2026 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలతో సహా మీరు చెల్లించవలసియున్నది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్:

(తనఖా దాక్యుమెంట్లు/ డీడ్స్‌కు రిఫరెన్స్ కలిగియున్న దాక్యుమెంట్లలో తెలిపిన విధంగా బ్యాంక్‌కు తనఖా పెట్టిన విధంగా స్థిరాస్తులు ఉంటే వాటిని తెలుపవలెను) (షెడ్యూల్-సి)

ఆస్తి షెడ్యూల్

పార్ట్-1 ప్రాథమిక సెక్యూరిటీ : ప్రస్తుతమున్న ఆస్తులు స్టాక్స్‌తో, బుక్స్, డెట్స్, రిసీవబుల్స్, కన్సుమబుల్స్ స్టోర్స్, విడిభాగాలు, తనఖా పెట్టిన వాహనాలు, చర ప్లాంట్ & మెషినరీ మరియు ఇతర ఫిక్స్‌డ్ ఆస్తులు మొదలైనవి.

పార్ట్-2 : సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడి, రిజిస్టర్డ్ సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.6028/2024, తేది : 30.08.2024 ప్రకారం శ్రీ చిరంజి కృష్ణారెడ్డి తండ్రి శ్రీ చిరంజి నందం రెడ్డి పేరు యుండి, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్ మరియు మండలం, కల్వకుంట గ్రామం, గణపతి నగర్ కాలనీ వద్ద గల బ్లాక్ నం.1 మరియు వార్డు నం.5తో కవర్ చేయబడిన ఆర్ఓసిలో కవర్ చేసిన రూఫ్ మొత్తం 2,104 చ.అ.ల ప్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1052 చ.అ.లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1052 చ.అ.లు) కలిగియుండి 245.12 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.199/ఎ లో ప్లాట్ నెం.1/భాగము ఎ లో నిర్మించబడి, 2104 చ.అ.ల బిల్టప్ ఏరియాతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగియుండి పిటిఐఎన్ నెం.111201658 5తో నివాస ఇం.నెం.5-1-95/3/సి/1/2/ఎ/1, గల గృహము యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: 30 వెడల్పు గల రోడ్డు, దక్షిణం: రామాదేవి గారి భూమి, తూర్పు: 33 వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాట్ నం.1/పార్ట్-బి.

తేది : 25.08.2026
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ది కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ఆనంద లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: సూర్య టవర్స్, 6వ అంతస్తు, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్ - 500 003, తెలంగాణ టెలిఫోన్ : (91) 40 27843333
ఇ-మెయిల్: info@aanandalakshmi.com: website:www.aanandalakshmi.com

వార్షిక సాధారణ సమావేశం, ఈ-ఓటింగ్ మరియు బుక్ క్లోజర్‌కు సంబంధించిన నోటీసు

1. ఆనందలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ యొక్క 13వ వార్షిక సాధారణ సమావేశం (AGM), AGM నోటీసులో పేర్కొన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు, 2026 సెప్టెంబర్ 30వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు 'ఇన్‌క్రెడిబుల్ వన్ హోటల్' 1-2-40, 41 & 43, పార్క్ లేన్, సంధు అపార్ట్‌మెంట్,